## హరీష్ రావు క్యాంప్ ఆఫీస్‌పై దాడి

నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ నిరసనలు



2




కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం 18 ఆగస్టు 2024





2

ఉద్యోగుల బదిలీలకు

## మార్గదర్శకాలు

నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



సంపుటి: 14, సంచిక: 135, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


# పరిపాలనలో ఫ్లాప్...

# తొండిలో తోపు

### రుణమాఫీకి ఎగనామం.. బూతులు తిట్టడంలో టాప్

**ప్రశ్నించే వారు చావాలని కోరుకుంటున్నారు**

**రేపు చంపడానికీ వెనుకాడరు.. రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయండి**

**పాక్షికంగా రుణమాఫీ.. తప్పైందని క్షమాపణ చెప్పు.. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన బీఆర్ఎస్ వదిలి పెట్టదు: సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ విమర్శలు**



రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా సంపూర్ణ రుణమాఫీ అయిందో లేదో రైతులనే అడుగుదాం

*కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారు. బ్జడెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. రేవంత్ నీది నోరా, మోరా.. రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు.*

హైదరాబాద్ ఆగస్టు 17(నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం విరీడియాతో మాట్లాడుతూ రుణమాఫీకి ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. 'పాక్షికంగా చేసిన తప్పైంది అని క్షమాపణ చెప్పు. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన నిన్ను బీఆర్ఎస్ వదిలి పెట్టదు. కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారు. బ్జడెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. సీఎం నీది నోరా, మోరా రైతుల సంఖ్య ..మిగతా 2లో



# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

**ఆర్థిక అంశాలపైనే ప్రధానంగా చర్చ**

**పోలవరం, రాజధానికి నిధులపై ప్రస్తావన**

**రుణపరిమితి పెంచాలని విన్నవించినట్లు సమాచారం**

**పలువురు కేంద్రమంత్రులతోనూ చర్చలు**

న్యూఢిల్లీ,ఆగస్టు 17(నిఘా న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమ య్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాల పై ప్రధానితో చర్చించినట్టు సమాచారం. ముఖ్యంగా రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. ఆయా నిధుల మంజూరుపై ప్రధానితో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేయను న్నట్లు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి ..మిగతా 2లో

# వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా



ఏలూరు ఆగస్టు 17(నిఘా న్యూస్) మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని వైఎస్ జగన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేశారు. గతంలో పార్టీ పదవులకు మాత్రమే రాజీనామా చేసిన ఆళ్ల నాని ఇప్పుడు ఏకంగా పార్టీకే రిజైన్ చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా ..మిగతా 2లో

# ఫ్యూచర్ సిటీ ప్రణాళికలపై రేవంత్ సమీక్ష

**ముగిసిన సీఎం ఢిల్లీ పర్యటన.. హైదరాబాద్ చేరుకున్న రేవంత్**

హైదరాబాద్ ఆగస్టు 17(నిఘా న్యూస్): ఇటీవల ఖమ్మం పర్యటన తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. కాగా శనివారం ఢిల్లీ పర్యటనను ముగించుకుని ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. వచ్చీ రాగానే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ రూట్ మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ప్రణాళికలు చేయాలన్నారు. రోడ్, మెట్రో మార్గాలకు భూసేకరణ ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. త్వరగా ..మిగతా 2లో



# పోలవరం దస్త్రాల కాల్చివేత

**మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం**



న్యూఢిల్లీ ఆగస్టు 17(నిఘా న్యూస్) పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి పోలవరాన్ని గోదావరిలో ముంచేసిన వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నా రంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు చూస్తుంటే దొంగే.. దొంగా దొంగా అని అరచినట్లు ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదల కోసం ఢిల్లీ వెళ్లిన మంత్రి నిమ్మల ఈ సందర్భంగా విరీడియాతో మాట్లాడారు. 2014%–%19 మధ్య గత టీడీపీ ప్రభుత్వం పోలవరానికి రూ.11,500 కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని, ఆ సమయంలో కేంద్రం రీయింబర్స్‌మెంట్ ద్వారా రూ.6వేల కోట్లు మాత్రమే ఇచ్చిందని మంత్రి వెల్లడిరచారు. వైసీపీ ఐదేళ్ల ..మిగతా 2లో




# దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

**ప్రధానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లేఖ**

**కేంద్ర బలగాల రక్షణ కావాలని డిమాండ్**

**విధులు బహిష్కరించి నిరసనలు**

**కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు**

**నిరసనలో పాల్గొన్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**

న్యూఢిల్లీ ఆగస్టు 17(నిఘా న్యూస్) కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా ..మిగతా 2లో


## 5 డిమాండ్లతో ప్రధానికి ఐఎంఏ లేఖ

కేంద్ర బలగాల రక్షణ కావాలని డిమాండ్

2



## నిరుద్యోగులను నిండా ముంచిన సాఫ్ట్ వేర్ కంపెనీ

కోట్లు వసూలు చేసి ఆఫీసుకు తాళం

మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



2


రుణమాఫీపై లక్షా 20 వేల

# ఫిర్యాదులు

**క్షమాపణలు చెప్పినా నోటీసులు ఇచ్చారు**

**మహిళలపై జరిగిన అక్రమాలను నివేదిస్తా**

**మోడీ పేరు చెబితేనే భయపడుతున్న రేవంత్**

**బిజెపిలో కలవడమే రేవంత్ తదుపరి లక్ష్యం**

**విరీడియా సమావేశంలో కేటీఆర్ హెచ్చరిక**



హైదరాబాద్ ఆగస్టు 17(నిఘా న్యూస్) తెలంగాణ మహిళా కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగతాల వివరాలను కమిషన్‌కు అందజేస్తానని చెప్పారు. తాను బహిరంగ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. మా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం, నేతలు వ్యాఖ్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను ..మిగతా 2లో



## ఫ్యూచర్ సిటీ ప్రణాళికలపై రేవంత్ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**

పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. తెలంగాణలో క్రీడా విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హకీంపేట లేదా గచ్చిబౌలిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రతిపాదించారు. స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ సైన్స్ సహా సుమారు డజనుపైగా కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల సియోల్‌లో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యానికి కేఎన్ఎస్‌యూ ప్రాథమికంగా అంగీకరించిందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

## నిరుద్యోగులను నిండా ముంచిన సాఫ్ట్ వేర్ కంపెనీ

**హైదరాబాద్ ఆగస్ట్ 17(నిఘా న్యూస్)** మాదాపూర్‌లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. అయ్యప్ప సొసైటీలో ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ కంపెనీ దాదాపు 200 మంది నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ.1.50లక్షల చొప్పున వసూలు చేసి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించింది. శిక్షణ అనంతరం ప్లేస్‌మెంట్ ఇప్పించినట్టు నమ్మించి జీతాలు ఇవ్వకుండా మోసం చేసింది. కార్యాలయానికి ఉన్న పళంగా తాళం వేయడంతో మోస పోయామని గ్రహించిన బాధితులు శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కంపెనీకి బెంగళూరు, విజయవాడలో కేంద్రాలు ఉన్నట్టు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు.

## ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

### నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**అమరావతి ఆగస్ట్ 17(నిఘా న్యూస్)** ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 12 శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు 19 నుంచి 31వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా నిలివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయలు, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు, దేవాదాయ, అటవీ, రవాణా, పరిశ్రమలు, విద్యుత్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరోవైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నెలాఖరు లోగా ఈ పక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా

**మొదటి పేజీ తరువాయి...**

చేసినట్లు ఆళ్ల నాని ప్రకటించారు. ఇదే విషయమై ఆళ్ల నాని వీరీడియాతో మాట్లాడారు. గతంలో పార్టీ పదవులకు, ఇప్పుడు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అప్పుడు, ఇప్పుడూ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు ఏలూరులో వైసీపీ కార్యాలయాన్ని కూల్చివేసినట్లు నాని తెలిపారు. కార్యాలయ స్థలం లీజు ముగిసిందని, దాంతో స్థలాన్ని యజమానికి అప్పగించామన్నారు. స్థల యజమాని అనుమతితోనే కార్యాలయంలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు నిర్వహించామని చెప్పారు. ఆ తరువాతే పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూల్చివేశామని ఆళ్ల నాని చెప్పుకొచ్చారు.

## 5 డిమాండ్లతో ప్రధానికి ఐఎంఏ లేఖ

**మొదటి పేజీ తరువాయి...**

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటనతో వైద్యవర్గాల్లో ప్రత్యేకించి మహిళా వైద్యసిబ్బందిలో అభద్రతా భావం పెరిగిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పేర్కొంది. ఈ తరుణంలో దేశంలో డాక్టర్ల భద్రతకు భరోసా కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి కోరింది. ఈమేరకు ఐదు డిమాండ్లతో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఐఎంఏ లేఖ రాసింది.

**ఐఎంఏ ఐదు సూచనలివీ..**

1. వైద్యులు, ఆస్పత్రులకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన 'ప్రొహిబిషన్ ఆఫ్ వయొలెన్స్ అండ్ డ్యామేజ్ టు ప్రాపర్టీ బిల్-2019' ముసాయిదాను చట్టరూపంలోకి తెచ్చి అమలు చేయాలి.
2. ఎయిర్ పోర్టుల తరహాలో ఆస్పత్రులకు కూడా పకడ్బందీ భద్రతను కల్పించాలి. ఇందుకోసం ఆస్పత్రులను సేఫ్ జోన్‌లుగా ప్రకటించాలి. ఆస్పత్రులు ఉండే ఏరియాల్లో ప్రభుత్వాలే సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి.
3. కోల్‌కతాలో చనిపోయిన జూనియర్ వైద్యురాలు నిరాటంకంగా 36 గంటల పాటు డ్యూటీ షిఫ్టులో పనిచేసింది. అలాంటి పనివేళలకు పరిమితి విధించాలి. ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేకమైన గదులు తప్పనిసరిగా ఉండేలా చూడాలి.
4. వైద్యులపై దురాగతాలు జరిగినప్పుడు ఆయా కేసుల దర్యాప్తును వేగవంతంగా, నిర్దిష్ట వ్యవధిలోగా పూర్తయ్యేలా చూడాలి.
5. కోల్‌కతాలో హత్యాచారానికి గురైన జూనియర్ వైద్యురాలి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం తగిన పరిహారాన్ని అందించి ఆదుకోవాలి.

హత్యాచారానికి గురైన జూనియర్ వైద్యురాలి డెడ్‌బాడీలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉందని పోస్టుమార్టంలో గుర్తించారంటూ జరుగుతున్న ప్రచారం అబద్ధమని కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ వెల్లడించారు. సీబీఐ దర్యాప్తుకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని ఆయన తెలిపారు. మరోవైపు 43 మంది డాక్టర్లను బదిలీ చేస్తూ బెంగాల్ ప్రభుత్వం శనివారం ఉదయం ఉత్తర్వులు విడుదల చేసింది. అయితే కోల్‌కతా ఘటన నేపథ్యంలో ఈ ఉత్తర్వులను వైద్యసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. నిరసనల్లో పాల్గొంటున్నందుకే వైద్యులను బదిలీ చేస్తున్నారని ఆరోపించాయి. దీనిపై స్పందించిన సీఎం మమతా బెనర్జీ 43 మంది డాక్టర్ల బదిలీల ఉత్తర్వును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# పరిపాలనలో ఫ్లాప్... తొండిలో తోపు

**మొదటి పేజీ తరువాయి...**

47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. ఇంకా సిగ్గులేకుండా రుణ మాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నరని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్. సంపూర్ణ రుణమాఫీ అయిందో లేదో రైతులనే అడుగుదాం. నీ చరిత్ర ఏందో నా చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు. మాట తప్పే చరిత్ర నీది? కొడంగల్‌లో ఓడితే రాజీనామా చేస్తా అని చెప్పి మాట తప్పింది నువ్వు తెలంగాణ కోసం మాట వీరీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర నాది. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన.. కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసం. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయండి రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట



పెట్టాలిరేవంత్ పరిపాలనలో ఫ్లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్ రుణమాఫీ చేయనందుకు రాజీనామా చేయాల్సింది నువ్వే సిగ్గులేకుండా నన్ను రాజీనామా చేయమంటున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వీరీద ఒట్టేసి చెప్పారని, చివరకు దేవుళ్ళను కూడా మోసం చేశారన్నారు. ఆ పాపం ఊరికే పోదన్నారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని తానే ఆ దేవుళ్ళ వద్దకు వెళతానన్నారు. పాపత్ముని క్షమించు, మా ప్రజలను హానీ చేయొద్దని దేవుళ్ల వద్దకు వెళ్లి మొక్కుకుంటా. సీఎం నన్ను బాడి షేమింగ్ చేస్తున్నారు. అది విజ్ఞతేనా, ప్రశ్నించే వాళ్లు చావాలని కోరుకుంటున్నారు. రేపు చంపడానికి కూడా వెనకాడరని అనుమానం ఉంది. అయినా మేం భయపడడం. నన్ను ప్రశ్నించే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదు. నువ్వు తప్పు చేసి మమ్మల్ని ప్రశ్నిస్తున్నావ్. త్వరలోనే రైతుల పక్షాన బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుంది అని వెల్లడిరచారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేయలేదని నేను ప్రశ్నించా. ఆగస్టు15లోపు చేస్తానని మరో తేదీ చెప్పునవ్. ఆగస్టు 15వరకు కూడా పూర్తి చేయలేదు. భౌతిక దాడులకు పురిగొల్పుతున్నారు. కాంగ్రెస్ గుండాలతో నా క్యాంప్ ఆఫీసుపై దాడి చేయించారు. ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా మేము అధికారంలో ఉన్నపుడు దాడులు చేస్తే ఉండేవారా అంటూ హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

**మొదటి పేజీ తరువాయి...**

నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే, తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా త్వరగా విచారణ పూర్తిచేసి నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్టాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశశ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడిరచింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు.ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు.వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని, కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో బాధితురాలికి తక్షణ న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు.సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో అమర్చిన కెమెరాల పూర్తి నివేదిక ఇవ్వాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం వైద్య సేవలను నిలిపివేస్తుంటారు. కానీ కోల్‌కతా ఘటనపై ప్రయివేట్ ఆసుపత్రుల వైద్యులు 24 గంటల పాటు ఓపీ సేవలను నిలిపివేశారు.

# రుణమాఫీపై లక్షా 20 వేల ఫిర్యాదులు

**మొదటి పేజీ తరువాయి...**

చట్టాలను గౌరవించే వ్యక్తినని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యంపై కేటీఆర్ మాట్లాడుతూ 'బస్సుల్లో కుట్లు అల్లికలే కాదు, అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు చేసుకున్న మాకు అభ్యంతరం లేదు' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఆయనకు మహిళ కమిషన్ నోటీసులు జారీ చేసింది. అలాగే రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తర్వాతి రాజకీయ మజిలీ బీజేపీయేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీలో ఆయన తనబృందంతో చేరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంటే ఎందుకు భయమో అసలు కారణాన్ని రేవంత్‌రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితుల వద్ద బయటపెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు. తాను పుట్టింది బీజేపీలోనేనని, చివరికి బీజేపీలోనే తన రాజకీయం ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్‌షాలకు రేవంత్‌రెడ్డి హావిరీ ఇచ్చారన్నారు. తాను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని అదే జెండా కప్పుకొని చనిపోతానని మోదీతో చెప్పింది, వాస్తవమా కాదా రేవంత్ చెప్పాలన్నారు. ఈ అంశంలో రేవంత్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిందేనని కేటీఆర్ అన్నారు. ఇకపోతే రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల అని, గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు అందజేస్తామని కెటిఆర్ అన్నారు. కేటీఆర్ శనివారం వీరీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం సొంత వీరీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డి లాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారన్నారు. ఓ వైపు సీఎం అధికారిక వీరీడియానేమో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులపై దాడి చేస్తుంది. మరోవైపు సీఎం, ప్రభుత్వమేమో ప్రభుత్వ ఆస్తులపైనే దాడి చేస్తుందని విమర్శించారు. రరుణమాఫీకి రూ.40 వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు. రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మందికి రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది. రుణ మాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని రేవంత్ రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిం దని చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరిస్తామని వివరాలను కలెక్టర్లకు అందజేస్తామని ఆ తర్వాత ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మొదలు పెడుతామని, ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రతి మంత్రి నియోజకవర్గం నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు మొదట వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అప్పటికి కూడా రైతులకు న్యాయం జరగకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామన్నారు. మా కాల్ సెంటర్‌కి దాదాపు 1.20లక్షల ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఒక ప్రొఫార్మా తయారు చేసి, దాని ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కానీ, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కానీ బాధ్యతలు తీసుకుంటారన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి ఈ సమాచారాన్ని నేరుగా సేకరిస్తాయన్నారు. కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో దాని నుంచి దృష్టి మళ్లించేలా అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలను కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. సీఎం వందశాతం రుణమాఫీ పూర్తి అయిందని చెబుతుంటే ప్రభుత్వం రుణమాఫీ కానీ వాళ్ల కోసం ప్రత్యేక కౌంటర్లు పెట్టడం డొల్ల వైఖరికి నిదర్శన మన్నారు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయించడం దేనికి నిదర్శనమని నిలదీశారు. కేసీఆర్ గవర్నమెంట్ ఉన్న సమయంలో ఫాక్స్ కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు, పరిపాలన వైఫల్యం కారణంగా ఫాక్స్ కాన్ ఏమైనా వెనక్కి వెళ్లిపోయిందా..? 40వేలతో చైనా తర్వాత అతిపెద్ద రెండో క్యాంపస్‌ని బెంగళూరులో ఏర్పాటు చేస్తామని సంస్థ చెప్పటం దేనికి నిదర్శనం నిలదీశారు. ఫాక్స్ కాన్ పెట్టుబడులు విస్తరణపై ప్రభుత్వం నిజనిజాలను బయటపెట్టాలని, తదుపరి విస్తరణను ఫాక్స్ కాన్ సంస్థ చేస్తుందా లేదా సీఎం చెప్పాలన్నారు. సీఎం, రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడిన మాటలు, చేస్తున్న దుష్ప్రచారం కారణంగానే ఫాక్స్ కాన్ కంపెనీ బెంగళూరుకి పోయిందా అనిపిస్తుందన్నారు.

# హరీష్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి

### నల్లబ్యాడ్జీలతో బిఆర్ఎస్ నిరసనలు

**సిద్దిపేట ఆగస్ట్ 17 (నిఘా న్యూస్)** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. సిద్దిపేట పట్టణంలో నల్ల కండువాలు కప్పుకుని నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా క్యాంప్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో హరీశ్‌రావు రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్లెక్సీలను చించివేశారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలో పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. మరోవైపు హరీశ్ రావుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిరచేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కాగా, ఇరుపక్షాల పోటాపోటీ ప్రదర్శనలతో సిద్దిపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేతలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ గూండాలు తమ కార్యకర్తలపై దాడులకు తెగపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి సిద్దిపేటలో జరిగిన ఘటనపై స్పందించిన హరీష్ రావు. కాంగ్రెస్ నేతల తీరును తీవ్రంగా ఖండిరచారు. సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్థరాత్రి కాంగ్రెస్ గూండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టారని హరీష్ రావు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం మరింత శోచనీయం అని విమర్శించారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనం అని విమర్శించారు. ఈ ఘటనపై రాష్ట్ర డీజీపీ వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



సిద్దిపేటలో అర్థరాత్ర ప్లెక్సీ వార్ జరిగింది. అర్థరాత్రి హైడ్రామా నడిచింది. మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిద్ధిపేటలో ప్లెక్సీలు వెలిశాయి. రూ. 2 లక్షల రుణమాఫీ అయింది. నీ రాజీనామా ఎటు పాయె అబద్దాల హరీశ్ రావు అంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ పేరిట పట్టణంలో ప్లెక్సీ బ్యానర్లు వెలిశాయి. ఈ ప్లెక్సీలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ప్లెక్సీలను తొలగించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. ప్లెక్సీలను తొలగించాలని బీజేఆర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. దీంతో జేఆర్ చౌరస్తాలో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. మరోవైపు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆందోళనకు దిగాయి. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆందోళనలతో సిద్దిపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులు సైతం భారీగా మోహరించారు.

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ నిధుల విడుదలపైనా చంద్రబాబు వాకబు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా వెనకబడిన జిల్లాల జాబితాలో ఉన్న 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుని నిధులు విడుదల చేయాలని ప్రధానమంత్రి మోదీని చంద్రబాబు కోరినట్లుగా తెలుస్తోంది. ప్రధానితో ఆయన సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాష్టానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా రాష్టానికి రుణ పరిమితి పెంచడంతో పాటు రాజధానికి ఇప్పిస్తామన్న పదిహేను వేల కోట్ల నిధుల గురించి.. ఇతర గ్రాంట్ల గురించి చర్చించినట్లుగా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి హయాంలో చేసిన అప్పులను రీషెడ్యూల్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రధానంగా కోరుతోంది. ఈ అంశంపైనా ప్రధాని మోదీకి నివేదిక ఇచ్చినట్లుగా చెబుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ ఆర్థిక పరిస్థితి అత్యంత ఘోరంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టుకోవాలంటే కేంద్ర సాయం అవసరమని భావిస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ముందు పెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోంది . బీజేపీకి పూర్తి మెజార్టీ లేకపోవడంతో టీడీపీ మద్దతు కీలకం. అందుకే టీడీపీ కీలక ప్రయోజనాలను సాధించుకుంటోందన్న అభిప్రాయం జాతీయ రాజకీయాల్లో ఉంది. చంద్రబాబు పర్యటనలో రాజకీయ చర్చలు కూడా చోటు చేసుకున్నాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవలి కాలంలో బయటపడుతున్న స్కాములు.. జగన్ పాలనలో చేసిన దోపిడీ గురించి పూర్తి స్థాయిలో ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించినట్లుగా చెబుతున్నారు. లిక్కర్ స్కామ్‌లో సీఐడీ దర్యాప్తుతో పాటు వేల కోట్ల నగదు లావాదేవీలు జరిగినందున ఈడీ విచారణకు సిఫారసు చేస్తామని స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారు. ఈ విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లుగా చెబుతున్నారు. అలాగే బయటపడిన అనేక స్కాముల విషయంలో.. తీసుకోవాల్సిన చర్యల విషయంలోనూ.. కేంద్ర దర్యాప్తు సంస్థల జోక్యం అవసరమని అడిగినట్లుగా భావిస్తున్నారు. మరో వైపు జాతీయ రాజకీయాలపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల రాజకీయంలో ఇటీవల కీలక మార్పులు వస్తున్నాయి. కొన్ని పార్టీల విలీనం.. మరికొన్ని పార్టీల పొత్తుల వ్యవహారాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. అలాగే రాజ్యసభలో ఉపఎన్నికల తర్వాత ఎన్డీఏ మెజార్టీ సాధించనుంది. ఆ క్రమంలో ఎన్డీఏ అనుసరించాల్సిన వ్యూహంపైనా ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించినట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు నాయు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానితో పాటు, పలువురు కేంద్ర మంత్రులను శనివారం సాయంత్రం కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన చంద్రబాబు మోదీని సన్మానించి రాష్ట్రంలో చేపట్టిన పనుల పురోగతిని, అందుకు కేంద్రం నుంచి కావాల్సిన సహాయాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రధానికి వినతి పత్రం అందజేశారు.రాజధాని అమరావతి నిర్మాణం పూర్తికి, పోలవరం ప్రాజెక్టుకు ఇదివరకే ప్రకటించిన విధంగా ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. దాదాపు గంటపాటు ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం . అనంతరం చంద్రబాబు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. వీరి మధ్య 40 నిమిషాల పాటు సమావేశం కాగా రాష్టానికి అభివృద్ధి, సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించాలని కోరారు. అక్కడే ఉన్న ఉక్కు, గనుల శాఖ మంత్రి కుమారస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి ప్రత్యేక సహాయంగా రూ.15 వేల కోట్లను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## పోలవరం దస్త్రాల కాల్చివేత

**మొదటి పేజీ తరువాయి...**

పాలనలో రూ. 4,167కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, కానీ మా హయాంలో జరిగిన పనితో కలుపుకుని రీయింబర్స్‌మెంట్ కింద రూ.8,382కోట్లు వచ్చాయని గుర్తు చేశారు. అలా వచ్చిన పోలవరం నిధులను ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టకుండా దారి మళ్లించిన ఘటన వైసీపీదే అంటూ మంత్రి ఆగ్రహించారు. కేంద్రం నిధుల కోసం ఎదురు చూడకుండా రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు చేసిన చరిత్ర టీడీపీది అని చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు గైడ్ బండ్ కుంగిపోవడం సహా అంచనాలు పెంచి టెండర్లు పిలిచిన అంశాలన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నట్లు మంత్రి తెలిపారు. శాఖాపరంగా దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. వైసీపీ హయాంలో ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల 2020 భారీ వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నమాట వాస్తవం కాదా అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను మంత్రి నిమ్మల ప్రశ్నించారు. దీనిపై ఐఐటీ హైదరాబాద్ నిపుణులు ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా అంటూ ఆగ్రహించారు. 2014%-%19మధ్య ఉన్న ఏజెన్సీలను రద్దు చేయడం వల్లే కొత్త ఏజెన్సీ పనులు చేపట్టడానికి 13నెలల సమయం పట్టిందని మంత్రి చెప్పారు. వైసీపీ తీరు వల్ల ఆ 13నెలల సమయమంతా వృథా అయ్యిందని ధ్వజమెత్తారు. ఒకే పనిని రెండు ఏజెన్సీలతో చేయిస్తే ఎవరు బాధ్యత వహిస్తారంటూ పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) లేఖ రాయడం నిజం కాదా జగన్ అంటూ మంత్రి ధ్వజమెత్తారు. ఏజెన్సీలను మార్చడం సరికాదంటూ పీపీఏ మినట్స్‌లో నమోదు చేసిన విషయం నిజమా కాదా, ఈ ప్రశ్నలన్నింటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ మంత్రి నిమ్మల సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన పాపాలకు సాక్ష్యాలు లేకుండా చేయాలని ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయం సహా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యాలయాల్లో ఫైళ్లు మాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి శాఖలోనూ ఫైళ్లు ధ్వంసం చేసే ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నారని ఆరోపించారు. దీనికి పుంగనూరులో ఆర్డీవో కార్యాలయంలో ÷ళ్లు దహనం చేసిన ఘటనే ఉదాహరణ అని చెప్పారు. తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగానే దస్త్రాల దహన కార్యక్రమం చేపట్టారని ధ్వజమెత్తారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు.



అంబర్ పేట్ నియోజకవర్గానికి చెందిన 77 మందుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.17.30 లక్షల చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్.
-గోల్నాక, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):

## పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

### మండల విద్యాధికారి జయ రాములు



**పెబ్బేరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల్లో విద్యాభివృద్ధి జరుగుతుందని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణంలోని చెంచువాడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి చిన్న రాములు అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జయరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల నమోదు పెంపునకు సహకారం అందించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారైనా పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతి పైన ఉపాధ్యాయుల పని తీరు పైన పాఠశాలలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులతో చర్చించాలని తెలిపారు. ఈసమావేశంలో ఏపిపిసి చైర్మన్ పార్వతి, అంగన్ వాడి కార్యకర్తలు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో




**లోకేశ్వరం, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని చిన్నవంగర కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపీడీవో సోలమన్ రాజ్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి,పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్లకు చేదుడుగా సీఎం సహాయనిధి



**తూప్రాన్, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని భావించి ఈ సహాయనిధికి శ్రీకారం చుట్టారని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మాజీ మంత్రి హరీష్ రావు, ప్రజల గుండెల్లో నిలుస్తారని బుడగ జంగాల మెదక్ జిల్లా అధ్యక్షుడు చింతల దశరథ అన్నారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవడంతో అమలయింది. ఈ చెక్కును శనివారం లబ్ధిదారుడైన పత్తి దుర్గమ్మకు 60 వేలు సీఎం రిలీఫ్, ఫండ్ చెక్కును అందజేశారు. బెడ బుడగ జంగాల జేఏసీ వైస్ చైర్మన్ వరంగల్ ఆరవ వార్డు కార్పొరేటర్ చింతల యాదగిరి చొరవతో మంజూరైనట్లు వివరించారు. ఈకార్యక్రమంలో చింతల నర్సింలు, పత్తి శ్రీహరి, చింతల నర్సింలు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన వైద్యులు




**తూప్రాన్, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కోల్ కత్తలోని జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసిన ఘటనపై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అమీర్ సింగ్, సిబ్బంది కలిసి మెడికల్ అసోసియేట్ ఇచ్చిన ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి అత్యాచారాల ఘటనలు రాబోవు రోజుల్లో పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితుని ఉరి తీయాలని పేర్కొంటూ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా క్రీడా కార్యదర్శిగా జక్కయ్య



**మలక్ పేట, ఆగస్ట్ 17(నిఘా న్యూస్):** జూనియర్ కాలేజ్ అండర్ – 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.జక్కయ్య నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం మలక్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. జంట నగరాల ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల క్రీడల నిర్వహణ బాధ్యతలను ఆయన చేపడతారు. హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా వ్యవహరిస్తున్నారు. జంట నగరాల లోని వివిధ ప్రభుత్వ హైస్కూల్లో దాదాపు 22 సంవత్సరాలుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ఆయన సేవలందించారు. ముసారాంబాగ్ ప్రభుత్వ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ గా 2020 లో ప్రమోషన్ ద్వారా జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ గా ఆయన చేరారు. హైదరాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా జూనియర్ కళాశాల క్రీడల అండర్ – 19 కార్యదర్శిగా పి.జక్కయ్య నియామకం కావడం పట్ల తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి ఎం.పర్వతాలు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించి హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి.ఒడ్డెన్నకు ఈ సందర్భంగా జక్కయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# తంటికొండ వెంకన్న సన్నిధిలో శాంతి కల్యాణం



### హాజరైన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతులు

**గోకవరం, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** గోకవరం మండలం తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు శాంతి కల్యాణం నిర్వహించారు. తంటికొండ దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకుని, కళ్యాణాన్ని కనులారా తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం రెండవవారం శని త్రయోదశి పురస్కరించుకొని భక్తులు కొండకు పోటెత్తారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఈ శాంతి కళ్యాణం నిర్వహించామని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంతం అంతా పాడి పంటలతో ధన,ధాన్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు భోజన సదుపాయాలను ఆలయ అధికారులు దగ్గరుండి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**లోకేశ్వరం, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వ లు,పలు రికార్డులను ఆయ న తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిధిలో గర్భిణుల వివరాల నమోదు, ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యురాలు తేజస్వినికి సూచించారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశు భ్రంగా ఉంచాలని ఆరోగ్య కేంద్రం ముందు పిచ్చి మొక్కలు ఉండడంతో వైద్య సిబ్బందితో కలిసి శ్రమదానం నిర్వహించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఇల్లు మనం ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో ఆరోగ్య కేంద్రాన్ని అంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య కేంద్రంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు సిబ్బంది కూడా తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని, సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోలమన్ రాజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కార్మికుల కూలి రేట్ల బోర్డు ఆవిష్కరణ

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్



**మహేశ్వరం, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం మండల్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం అడ్డాలో కూలి రేట్ల బోర్డును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు పెన్షన్ సబ్సిడీతో పరికరాలు ప్రభుత్వ రంగ సంస్థలలో పని కల్పించడం లాంటి చర్యలు చేపడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ఇవేవీ పట్టించుకోకుండా సెస్సు ద్వారా వస్తున్న డబ్బులను దారి మళ్ళించి అనేక రూపాలలో ప్రభుత్వం ఉపయోగిస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. సంక్షేమ బోర్డు ద్వార సిఐటియు జిల్లా కోశాధికారి జి. కవిత జిల్లా ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ మండల కన్వీనర్ శేఖర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మహేశ్వరం ప్రాంతంలో కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం సిఐటియు కృషి చేస్తుందని అన్నారు. కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కటికల శంకర్, కానాపురం చెన్నయ్య, కానాపురం రాజు, పేయ్యల రవి, జి రాములు, ప్రకాష్, డి యాదగిరి, పైజుల్ల ఒగ్గు మల్లేష్, పర్వతాలు, కన్నయ్య, తిరుపతయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార ఘటనపై వైద్యుల నిరసన




**ఆబిడ్స్, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):** పశ్చిమ బెంగాల్ కలకత్తాలో యువ వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య సంఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం అబిడ్స్ లోని ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ ముందు వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ హాస్పిటల్స్ తో పాటు ప్రవేటు, కార్పోరేట్ హాస్పిటళ్లు మద్దతు తెలియజేశాయి. మృతి చెందిన వైద్యురాలికి ఆత్మశాంతి కలగాలని కొవొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఉదయ్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ రాఘవ, డాక్టర్ జయ ప్రకాష్ లు మాట్లాడుతూ రాఖీ పండుగ రోజు రాఖీలు కట్టడమే కాదు, మహిళలలకు పురుషులు రక్షణగా ఉండాలని కోరారు. రాజకీయ నాయకుల ప్రొద్బలం లేనిది ఈ సంఘటన జరగదన్నారు. న్యాయస్థానం కూడా ఇలాంటి కేసులలో త్వరితగతిన విచారించి నిందితులకు కఠినంగా శిక్షించి, బహిరంగంగా ఊరి తీయాలని కోరారు. ఈ ఘటనలో అనేక మంది ఉన్నట్లు వారు అనుమానం వ్యక్తం చేశారు. అత్యవసర సేవలు మినహా అన్ని వైద్య సేవలు నిలిపి వేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకొని ఇలాంటి క్రూరమైన ఘటనకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. అప్పటి వరకు పోరాటాన్ని దశల వారీగా కొనసాగిస్తామని హెచ్చరించారు. వైద్యురాలు లత తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ పెద్దగోల్కొండ దగ్గర రోడ్ ప్రమాదానికి గురైన ఆత్మకూరు పట్టణ కేంద్రానికి చెందిన సురేష్ కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానాలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని క్షతగాత్రులని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.
-నారాయణపేట, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):

## భట్టిని కలిసిన గడ్డం రవి



**ఉప్పల్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను శనివారం కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నిర్మాత గడ్డం రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కాంగ్రెస్ పాలన తీరుపై అడిగి తెలుసుకున్నారు. చిత్ర పరిశ్రమకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ గంటెడి కృష్ణ హీరో సందీప్, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మన ఊరు మనబడి తో పాఠశాలలో సౌకర్యాలు

### ప్రధానోపాధ్యాయులు సాజిద బేగం



**తాండూరు, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మన ఊరు మన బడి పథకంలో ఎంపికైన పాఠశాలలకు విద్యార్థులకు అవసరమగు సౌకర్యాలు అందుతున్నాయని ప్రధానోపాధ్యాయులు సాజిదా బేగం వెల్లడించారు. బషీరాబాద్ మండలం కేంద్రంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమం ప్రాథమిక పాఠశాలకు 51 బెంచులు, ఐదు గ్రీన్ బోర్డులు మన ఊరు మన బడి పథకం ద్వారా పంపిణీ చేశారని ప్రధానోపాధ్యాయులు సాజిదా బేగం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాజిదా బేగం, ఉపాధ్యాయులు సాధియ నౌషిన్ ఆయేషా సమీరా ఆఫ్రిన్, శేషగిరి సంతోషం వ్యక్తం చేశారు.

## ఏసిపి మాదవిని సన్మానించిన లయన్ సభ్యులు




**కరీంనగర్, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** శ్రీనగర్ ఉమెన్స్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గడప నిరంజనీ దేవి ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మాధవిని ఘణంగా సన్మానించడం జరిగింది.ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సం రోజున మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా వారు చేసిన సేవలకుగాను ప్రభుత్వం నుండి అవార్డు అందుకున్న సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ కంటే గంగాభవాని, ఉపాధ్యక్షురాలు కడారి విజయ, ఏ పద్మావతి, సంద స్వప్న పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పుస్తే మెట్టెలు అందజేత



**ముస్తాబాద్, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన బందారి రమేష్- భాగ్యమ్మ దంపతుల కుమార్తె శ్రీజ వివాహం ఆదివారం ఉన్నందున,ఇంటికి పెద్దదిక్కు అయిన శ్రీజ తండ్రి రమేష్ గతంలోనే అనారోగ్యంతో మరణించారు,ఇద్దరు ఆడపిల్లలను కూలీ పనులు చేస్తూ భాగ్యమ్మ కుటుంబాన్ని నెట్టుకొచ్చింది,ఈ మధ్యనే పెద్ద కుమార్తె శ్రీజ వివాహం కుదుర్చుకున్నారు,వారి ఇంట్లో పరిస్థితిని తెలుసుకున్న కోల కృష్ణగౌడ్ ముస్తాబాద్ మాజీ ఎంపీపీ శరత్ రావుకు విషయం చెప్పగానే వెంటనే స్పందించి వధువు శ్రీజకు పుస్తె మట్టెలు అందించారు. గ్రామ యువకులతో కలిసి కృష్ణగౌడ్ తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం భాగ్యమ్మ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందు, నాని, బాలనర్సయ్య, బాలకిషన్, కిట్టు, మహేష్, శ్రీనివాస్,తేజ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో కార్పొరేటర్ పర్యటన

**చిలుకానగర్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని న్యూరామ్ నగర్ కాలనీ, కుమ్మరి కుంటలలో శనివారం కార్పొరేటర్ బన్నాల గీత పర్యటించారు. జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యుఎస్, విద్యుత్, ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు కార్పొరేటర్ బన్నాల గీత పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి నూతన ప్రతిపాదనలు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది.న్యూ రామ్ నగర్ కాలనీలో పలు వీధుల్లో నూతన సీవరేజ్ లైన్ల కోసం కొత్త ప్రతిపాదనలు చేయాల్సిందిగా అదేవిధంగా, బాగా దెబ్బతిన్న రోడ్ల ప్లేస్ లో కొత్త సిసి రోడ్లకు ప్రతిపాదనలు తయారు చేయాలని కాలనీలో అక్కడక్కడ పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని శానిటేషన్ డిపార్ట్మెంట్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాలనీ మొత్తాన్ని శుభ్ర పరచాల్సిందిగా శానిటేషన్ డిపార్ట్మెంట్ ని ఆదేశించడం జరిగింది, కుమ్మరి కుంట లోని ఓపెన్ నాలాలను పూర్తిగా డీసిల్టింగ్ చేయాలని,సాయంత్రం పూట దోమల నివారణకు ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా ఫాగింగ్ చేయాల్సిందిగా ఎంటమాలజీ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. చాలా దూరంగా ఉన్న ఎలక్ట్రికల్ వైర్ల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డి.ఈ.నిఖిల్ రెడ్డి, ఏ.ఈ.రాజ్ కుమార్, శానిటేషన్ డిపార్ట్మెంట్ డి.ఈ.చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఏజీఎం రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ శేఖర్, ఉపేందర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి నవీన్, కాలనీ సభ్యులు సిద్దయ్య, హనీఫ్, ప్రభాకర్, జ్ఞానేశ్వర్, తాహెర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మహమూద్, బంటి తదితరులు పాల్గొన్నారు.



# కొంకుదురు ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరసన




## మహిళలను తాకాలంటే భయపడేలా శిక్షలు వేయాలి: డాక్టర్ విజయలక్ష్మి

**బిక్కవోలు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం కొంకుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలకత్తాలోని ఆర్ జి ఆసుపత్రిలోని జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని వుయ్ వాంట్ జస్టిస్ డాక్టర్లకు సరైన రక్షణ కల్పించాలంటూ పలు నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా, స్త్రీకి రక్షణ లేకుండా పోయిందని అందులోనూ ప్రాణం పోసే డాక్టర్ ని అమానుషంగా అత్యాచారం చేసి ప్రాణం తీసిన ఆ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని శిక్షించే వరకు జూనియర్ డాక్టర్లకు మద్దతు తెలుపుతూ పోరాటం జరుగుతుందని ఆమె అన్నారు. వెంటనే ఆ దుర్మార్గులను పట్టుకోవడమే కాకుండా విధి నిర్వహణ చేస్తున్న మహిళలపై చేయి వెయ్యాలంటే భయపడే విధంగా చట్టాలను పునరుద్ధించాలని మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోనూ జూనియర్ డాక్టర్లు వైద్య సేవలకు స్వస్తి చెప్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకుదురు వైద్యాధికారులు ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పీ లు హెల్త్ అసిస్టెంట్లు సూపర్వైజర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజనం పున: ప్రారంభం

**తాండూరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండలం పరిధిలోని కొర్విచేడ్ గనిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 15 రోజుల నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందకపోవడంతో, విషయం తెలుసుకున్న మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య రెండు రోజుల క్రితం పాఠశాలకు సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా చూడాలని ప్రధానోపాధ్యాయుడికి, గ్రామస్తులకు తెలిపారు. అదేవిధంగా ఈ విషయం వార్తా రూపంలో వివిధ దిన పత్రికలలో ప్రచురితం కావడంతో జిల్లా విద్యా ధికారిణి రేణుకా దేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి స్పందించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి పాఠశాలకు సందర్శించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందే విధంగా తగు చర్యలు తీసుకోవడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పునః ప్రారంభమైంది. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రైనీ డాక్టర్ హత్యాచారానికి నిరసనగా ర్యాలీ

**గోకవరం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** గోకవరం సి.హెచ్.సి నందు ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు డా.వనజాకుమారి సూపరెంటెండెంట్ అధ్యక్షతన జి.కొత్తపల్లి వైద్యాధికారులు డా.సునీల్, డా.నిఖిత సమక్షంలో కోల్ కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసనగా ర్యాలీని శనివారం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రినుండి దేవిచౌక్ సెంటర్ వరకు నినాదాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు దేవిచౌక్ సెంటర్ వరకు నినాదాలతో వెళ్లి సిబ్బంది అందరూ మానవ హారాన్ని ఏర్పాటు చేసి నింధితులను కటినంగా శిక్షించి వారికి శిక్ష పడేటట్లు ప్రభుత్వం చూడాలని ప్రభుత్వ వైద్యులకు భద్రత కల్పించాలని తెలిపారు. శనివారం గోకవరం నందు కేవలం అత్యవసర కేసులను మాత్రమే చూస్తున్నారనిప్రజారోగ్యం మాభాద్యత-మా రక్షణ ప్రభుత్వ బాధ్యత అని నినాదాన్నిస్తూ ప్రజాస్వామ్య దేశంలో నేడు ఇలాంటి వైద్యులపై అకృత్యాలు బాధాకరమని చట్టాలు మరింత బలంగా ఉండి దోషులకు శిక్ష పడేవరకు వదిలి పెట్టారాదని డా.వనజ, డా.నిఖిత మాట్లాడారు. కార్యక్రమంలో జి.కొత్తపల్లి వైద్య ఆరోగ్య సిబ్బంది ఏమ్.ఎల్.హెచ్.పిలు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.




# పనిచేయడం అలవాటుగా మార్చుకోవాలి

## మెగా జాబ్ మేళా లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపు

**నారాయణపేట, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపు నిచ్చారు. కోస్గి పట్టణ కేంద్రంలోని పంచాక్షరి ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 50కి పైగా కంపెనీలతో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన, నిరుద్యోగ నివారణ పౌండేషన్ను, పోలీస్ యంత్రాగాన్ని ఎస్పి అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా 1290 మంది అన్లైన్లో పేర్లు నమోదు చేసుగా, ప్రత్యక్షంగా 395 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు సుమారు 1800 మంది యువత పెద్ద సంఖ్యలో మెగా జాబ్ మేళాకు తరలిరాగా, 50కి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి 491 మందికి సెలెక్ట్ అయినవారికీ తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎస్పీ నియామక పత్రాలను అందించారు. మిగతావారికి సెకండ్ రౌండ్లో ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ చేసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ మెగా జాబ్ మేలకొచ్చిన యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యోగాల్లో రాణించాలని, కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు, ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడివుండాలన్నారు. జిల్లాలో యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళాలో పాల్గొన్న యువతి, యువకులు అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకోవడంతో కాకుండా అంతకు రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగంలో జాయిన్ అయి కష్టపడి పని చేసి ఉద్యోగంలో నిలదొక్కుని ఇంకా ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు, ఊరుకి, జిల్లాకి, ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఎస్పీ కోరారు.




# దోషులను ఉరి తీయడమే సరైన శిక్ష

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** వైద్యురాలిపై అత్యాచార ఘటనపై పాల్పడిన దోషులను ఉరితీయడమే సరైన శిక్ష అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కోల్ కొత్తలో జూనియర్ డాక్టర్ ను అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ వైద్య విద్యార్థిని అత్యాచార హత్య ఘటనపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చెయ్యాలని జూడాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం కావ్యఅంజలీ ఇన్స్టిట్యూట్ అఫ్ డాన్స్ గురువు కుమారి కావ్య శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, హరి హర గజముఖ, లింగాష్టకం, దశావతార శబ్దం, ఇందరికి అభయము ఇచ్చు చేయి, బ్రహ్మాంజలి, హిందువుల తిల్లాన, కృష్ణాష్టకం, నీల మేఘ శరీర, భావయామి, ఇదిగో భద్రరి, జతిస్వరం, అల్లో నేరేళ్లో మొదలైన అంశాలను శ్రీ సూర్య హిమజ, దాక్షిణ్య, లక్ష్మి దేవాన్ష్, ఆరోహి, అక్షయ, నందిత, మౌక్తిక, భావిక, లౌక్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.



ఈస్ట్ జోన్ అదనపు డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన జె.నర్సయ్యను శాలువతో సన్మానించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకట రెడ్డి, బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ తదితరులు.

*-అంబర్ పేట్, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):*

# జర్నలిస్ట్ కుటుంబానికి సాయం



**చంద్రగిరి, 17 ఆగస్ట్ (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పంచాయతీ స్థానిక రామకృష్ణ మందిరం వీధిలో నివాసం ఉంటున్న ఇ.కామేశ్వర్ (53) గుండెపోటుతో మృతి చెందారు. శనివారం తోటి జర్నలిస్ట్ మిత్రులు కలసి వారి కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

# బీజేపి అజింపేట గ్రామ కమిటీ ఎన్నిక



**అడ్డగూడూరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** అజింపేట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు ననుబోతు సైదులు ఆదేశాల మేరకు మండల నాయకులు నాయకులు లింగల నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నిమ్మల ఈశ్వర్ గౌడ్,ఉపాధ్యక్షులు గా లింగాల మల్లేశ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి గా కన్నెబోయేనా లింగ స్వామి,కోశాధికారి ఇటికల యాదగిరి, భారతీయ జనతా పార్టీ యువ మోర్చ అధ్యక్షులు గా కన్నెబోయిన రఘు, ఉపాధ్యక్షులు, కన్నెబోయేన నరేష్, ప్రధాన కార్యదర్శి గా నిమ్మల నవీన్ కుమార్ గౌడ్,కోశాధికారి గా కన్నెబోయేన మల్లేశ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



ఆనంద్ బాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రవీందర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ రాందాస్ సంతోష్ ముదిరాజ్, కన్నా, రత్నాకర్, జి.ఎన్ వి.సతీష్ కుమార్ ఉన్నారు.

*-మల్కాజిగిరి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):*



నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నల్లకుంట డివిజన్ సత్య నగర్ బస్తీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారు. శనివారం అక్కడ జరుగుతున్న పనులను కార్పొరేటర్ అమృత అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

*-నల్లకుంట, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):*

# లోకేశ్వరం బంద్ విజయవంతం

## బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడులకు నిరసన



**లోకేశ్వరం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బీజేపీ, హిందు సంఘాలు శనివారం లోకేశ్వరం లో బందుకు పిలుపునిచ్చారు. నాయకుల పిలుపు మేరకు వాణిజ్య,వ్యాపార,విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ కొనసాగిస్తున్నారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగించేల ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో వైద్యుల నిరసన




**శ్రీకాళహస్తి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో వైద్యులు వైద్య సిబ్బంది నిరసన ధర్నా నిర్వహించారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ ఓపి సేవలను బహిష్కరించారు. నిరసన ధర్నా నిర్వహించి, వైద్యులకు రక్షణ కల్పించాలి బాధితులకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. కలకత్తా లాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్యులపై దాడుల ను అత్యాచార ఘటనలను నియంత్రించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ విజయలక్ష్మి డాక్టర్లు నర్సులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో గ్రామీణ వైద్యుల నిరసన




**పెబ్బేరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కోల్ కత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యకు నిరసనగా, త్వరిత గతిన విచారణ జరిపి దోషులను శిక్షించాలని ప్రైవేటు ఆసుపత్రుల గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పెబ్బేరు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిపివేశారు. కార్యక్రమంలో కేఎం భాష,రవి కుమార్, నారాయణ, సలీం, గంగాధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బొత్సను కలిసిన జిల్లా వైసీపీ నేతలు



**శ్రీకాకుళం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు రెడ్డి శాంతి, శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తో కలిసి బొత్స సత్యనారాయణని విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పిరియా సాయిరాజ్, ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, కరిమి రాజేశ్వరరావు, అంధవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా లో వైద్య సిబ్బంది నిరసన ధర్నా

### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే




**కాప్రా, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** వెస్ట్ బెంగాల్ వైద్య విద్యార్థిని జరిగిన హత్యాచార ఘటన పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా చర్యలు తీసుకోవాలని దేశ వ్యాపితంగా ఆందోళను జరుగుతున్నాయి. అందులో బాగంగా పలు సంఘాల ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ లో శనివారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఇటువంటి దుర్మార్గాలపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా నూతన కమిటీ



**లోకేశ్వరం, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట నూతన కమిటీని ఎస్సీ కులస్తులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్గా యం. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా అంబకంటి శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీరాములు ఉపాధ్యక్షులుగా దండే రమేష్,అర్ల నరేష్, మగ్గిడి గంగన్న మోడం శంకర్, హర్ష ముత్యం,కార్యదర్శులు జి. చంద్రశేఖర్, ఎన్నికయ్యారు. ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. –

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**పాలకుర్తి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం శాతాపురం గ్రామానికి చెందిన గాదరి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అంద చేశారు వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసర బోయిన కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు ఏలూరు యాకన్న, తోడేటి చిన్న యాదయ్య, పసులాది యాకన్న, పసులాది లక్ష్మయ్య, బీరెల్లి బాలరాజు పసులాది సో మల్లయ్య, పసులాది బక్క మల్లయ్య, గిద్దల యాకన్న, గాదరి రామయ్య, తదితరులు ఉన్నారు.

## చెన్నా ప్రమోదినికి డాక్టరేట్




**విశాఖపట్నం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** లీగల్ ఆర్టికల్స్ రాసి వివిధ పత్రికల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన లను అందిస్తున్న విశాఖకు చెందిన చెన్నా ప్రమోదినికి అమెరికాకు చెందిన ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రధానం చేసింది. విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ సంస్థ పర్యవేక్షణలో డాక్టరేట్ ను శనివారం అందజేశారు.

## మేడ్చల్ లో వైద్యుల నిరసన ర్యాలీ




**మేడ్చల్, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):** కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ మెడిసిటి హస్పటల్ మెడికల్ కాలేజీ వైద్యులు, విద్యార్థులు మేడ్చల్ జాతీయ రహదారి 44పై నిరసన ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, విద్యార్థులు మాట్లాడుతూ మానవత్వం నీచపు స్థాయికి దిగజారంది అని చెప్పడానికి ఉదాహరణ ఈ ఘటన అన్నారు. ట్రైనీ డాక్టర్ పై జరిగిన ఘటనకు నిరసనలో భాగంగానే 12 గంటలు వైద్య సేవలను దేశ వ్యాప్తంగా నిలిపివేసి నిరసన చేపట్టామని చెప్పారు. డ్యూటీలో ఉన్న మెడికల్ పీజీ విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలను కాపాడే వైద్యులను ప్రభుత్వాలు కాపాడాలని నిదానాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో 200 మందికి పైగా మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు విద్యార్థులు ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే





### హాజరు కాని టీచర్లపై చర్యలకు ఆదేశం

**కాప్రా, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం కాప్రా ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను చూసి హాజరు కానీ టీచర్స్ పై ఆరా తీశారు. హాజరు కాని వారిపై చర్యకు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. పిల్లకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, బాపు రాజ గోపాలం, బాబీయా నాయక్, శ్రీనివాస్ చారి నాయకులు ఇంద్రయ్య మైసయ్య భాస్కర్ గౌడ్, మచ్చ శ్రీకాంత్ గౌడ్, కొప్పుల కుమార్, పిల్లి సాయి రాము, వడ్లకొండ కృష్ణ గౌడ్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



- మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.
- కాంగ్రెస్ నాయకుల డిమాండ్

**ముస్తాబాద్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అందులో భాగంగా ప్రవేశపెట్టిన 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం' గురించి కేటీఆర్ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకుని రాష్ట్రంలోని మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను చులకన చేసి మాట్లాదే పద్ధతిని మార్చుకోవాలని మహిళలను గౌరవించాలని హితవు పలికారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరిగితే మహిళలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయానంపై అక్కసుతోనే కేటీఆర్ ఇలా మాట్లాడుతున్నారని మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) ను బలోపేతం చేయండి



### కేంద్ర కమిటీ సభ్యులు ఎన్.మూర్తి

**పాలకుర్తి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ప్రజా ఉద్యమాల సారథి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ను బలోపేతం చేయాలని పార్టీ కేంద్ర సభ్యులు, తెలంగాణ నిర్మాణ గైడ్ ఎన్,మూర్తి పిలుపునిచ్చారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ వామపక్ష నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మూర్తి మాట్లాడుతూ అవినీతి అవకాశవాద, మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజలకు అందించాలని ఆయన అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మతతత్వ రాజకీయాలు ప్రమాదకరంగా మారాయని, వాటిని ఎదుర్కొనేందుకు ప్రజలను సంసిద్ధం చేయాలని అన్నారు. చారిత్రక ఉద్యమ నేపథ్యం కలిగిన పాలకుర్తిలో విప్లవ రాజకీయాలను,ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శిగా సాంబయ్య సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగాం జిల్లా నూతన కార్యదర్శిగా గుమ్మడిరాజుల సాంబయ్య ఎన్నికయ్యారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. జిల్లాలో లిబరేషన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర కమిటీ సభ్యులు మూర్తి సమక్షంలో జిల్లా కమిటీని పునఃనిర్మాణం చేసినట్లు తెలిపారు. గత మూడు దశాబ్దాల కాలం పాటు వామపక్ష ఉద్యమంలో ఆయన కొనసాగారని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఏ.రజిత, జీడి.సోమయ్య, కొతి.సుధాకర్, మల్లయ్య, పోలాస. సోమన్న, కళింగరాజు తదితరులు ఎన్నికయ్యారని తెలిపారు.

# ప్రాణాలు రక్షించే వారికి మాన రక్షణ ఏది..?




**తాండూరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కలకత్తా నగరంలోని ప్రధాన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్ ని హత్యాచారం చేయడంతో డాక్టర్లు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల డాక్టర్ల ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు వెలువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఆర్ఎంఓ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సైతం మహిళ డాక్టర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇందిరా చౌక్ లో డాక్టర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్లపై దాడులు జరగకుండా ప్రత్యేకమైన చట్టం అమలు చేయాలని, అదేవిధంగా డ్యూటీలో ఉండే మహిళ డాక్టర్లకు ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎర్ పోర్ట్ (విమానాశ్రయంలో మాదిరిగా) పద్ధతిన ఆసుపత్రిలో డాక్టర్లకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆసుపత్రులను సేఫ్ జోన్లుగా ప్రకటించాలని పేర్కొన్నారు. మహిళా డాక్టర్ పై హత్యాచారం చేసిన నిందితుడిని వెంటనే ఉరిశిక్ష లో భాగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హత్యాచారనికి గురైన మహిళ డాక్టర్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కోరారు. డాక్టర్లు రోడ్డుపైకి వచ్చి ఇంత పెద్ద మొత్తంలో నిరసనలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి అని కొందరు డాక్టర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి, డాక్టర్ జయ ప్రసాద్, డాక్టర్ వి. మల్లికార్జున్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ గౌడ్, డాక్టర్ కళ్యాణ్ మోహన్ రావు, మహిళా డాక్టర్లు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు, డాక్టర్ హుస్నా, డాక్టర్ అనూ శేఖర్, డాక్టర్ శ్రీలత రెడ్డి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ స్పందన, డాక్టర్ ఆర్తి రెడ్డి, డాక్టర్ ఉషా రవిశంకర్, డాక్టర్ సునీత, డాక్టర్ స్వాతి, డాక్టర్ శిల్పిక రాణి, డాక్టర్ రూబియా, డాక్టర్ థైరిన్, డాక్టర్ రోహిణి, డాక్టర్ సుధామయి, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు, వైద్య సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు.



దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయంలో శనీశ్వర స్వామికి శని త్రయోదశి సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. ముందుగా కలస్థాపన గణపతి పుణ్యా వచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి స్వామికి పాలు పెరుగు తేనె సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి అనంతరం స్వామివారిని చక్కగా పూలమాలలతో అలంకరించి ఆపై కర్పూర హారతి సమర్పించారు. విశేషంగా భక్తులు అభిషేకంలో పాల్గొన్నారు.

*–శ్రీకాళహస్తి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):*

## అదాలత్ కక్షిదారులకు ఒక మంచి అవకాశం

- జిల్లాలోని న్యాయమూర్తులు తో వర్చువల్ సమావేశం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్,
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



**శ్రీకాకుళం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ స్థానిక జిల్లా కోర్టు భవనం నందు జిల్లాలో గల అందరి న్యాయమూర్తులతో వర్చువల్ గా శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే లోక్ అధాలాత్ ను ఉద్దేశించి రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు ప్రీ లీటిగేషన్ కేసులను ఎక్కువ చేయాలని కోరారు. కక్షిదారుల మధ్య మధ్యవర్తిత్వం వహించి వారి వాదనలు తెలుసుకొని వారి మధ్య ఉన్న సమస్యను తొలిగించడానికి మధ్యవర్తిత్వం ఉపయోగ పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్ సన్యాసి నాయుడు, జిల్లాలో గల న్యాయ మూర్తులు పాల్గొన్నారు.

## శని భగవానునికి తైలాభిషేకం




**లోకేశ్వరం, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** మండలం బాగాపూర్ శివారులో గల లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వద్ద గల నవగ్రహాలలో శనీశ్వరుడికి ప్రీతికరమైనటువంటి శని త్రయోదశి రోజు శని భగవానునికి నూనెతో తైలాభిషేకం గావించడం జరిగింది. శ్రావణమాసంలో శనివారంతో పాటు శని త్రయోదశి రావడం శుభప్రదమని ఈరోజు చేసే శని పూజలు సఫలీకృతం అవుతాయని శని దోషాలు, ఏలినాటి శని అర్ధష్టమ శని అష్టమ శని తొలిగి పోతాయని కుంభరాశి, మకర రాశి మీన రాశి వారికి ఏలినట్టి శని ప్రభావం ఉందని వృశ్చిక రాశి కర్కాటక రాశి, అర్ధాష్టమా అష్టమ శని ఉందని ఈరోజు ఆరాధించడం వల్ల దోష నివారణ జరుగుతుందని ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు నరసింహస్వామి తెలియజేయడం జరిగింది. శని భగవానునికి తైలాభిషేకం చేయించి,ప్రదక్షిణలు చేయడం జరిగింది. ఆయా గ్రామాల భక్తులు శని బాధలు తొలగాలని మొక్కులు చెల్లించుకున్నారు.

## తుమ్మల సత్య వైద్య ఖర్చులకు సాయం

### కమ్మ వారి ఐక్య సేవా సమితి



**విజయవాడ, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన తుమ్మల సత్యనారాయణ చాలా కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. వైద్యానికి 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆర్థిక సహాయం అందించవలసిందిగా కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ కార్యవర్గానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ దాతల సహకారంతో 50,336 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్, కమ్మదర్శిని వ్యవస్థాపకులు ఉప్పలపాటి ప్రవీణ్, తుమ్మల సత్యనారాయణ ఇంటికి స్వయంగా వెళ్లి చెక్కు అందజేయడం జరిగింది.

# ముని్సపాలిటీలో 40 ఫీట్ల రోడ్డును అమలు చేయాలి

### బిజెపి అధ్యక్షులు పోచం సోమయ్య విజ్ఞప్తి




**మోత్కూరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** మోత్కూర్ ముని్సపాలిటీ రోడ్డు వెడల్పు ఖచ్చితంగా 40 ఫీట్లు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని మోత్కూరు ముని్సపల్ కమిషనర్ కి బిజెపి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పోచం సోమయ్య వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన కమిషనర్ తో మాట్లాడుతూ ముని్సపల్ పాలకవర్గం 40 ఫీట్లు రోడ్డు ఆమోదించి 18 నెలలు అయినా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, దాంతో రోడ్డు పనులు నత్త నడక నడుస్తున్న కారణంగా ముని్సపాలిటీ ప్రజలు, వాహనదారులు దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. వ్యాపారస్తులు 40 ఫీట్ల రోడ్డు లోపల ఎలాంటి వస్తువులు పెట్టకుండా వారిని కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేష్, బిసి మోర్చా పట్టణ అధ్యక్షులు ఎడ్ల రాము,బిరుదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపీడీవోకు సన్మానం



**లోకేశ్వరం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవోకు, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంసా పత్రం అందుకున్న లోకేశ్వరం ఎంపీడీవో సోల్మన్ రాజ్ మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు, లోకేశ్వరం ఫీల్డ్ అసిస్టెంట్ అంబకంటి శ్రీనివాస్,రాములు,తదితరులు పాల్గొన్నారు.

# చేపల చెరువు వేలం వాయిదా

### తిరుపతి ముని్సపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, అగస్ట్ 17 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థకు సంబందించి శెట్టి పల్లిలోని చేపల చెరువు చక్రాల బండ కు ఈ నెల17న నిర్వహించాల్సిన వేలం వాయిదా వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 శనివారం శెట్టిపల్లిలోని చేపలచెరువు, చక్రాల బండగుంట వేలం నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. అయితే పరిపాలనా కారణముల రీత్యా ఈ బహిరంగ వేలం వాయిదా వేస్తున్నామని తెలిపారు. తదుపరి శెట్టిపల్లి చేపల చెరువు, చక్రాల బండ గుంట బహిరంగ వేలం తేదిని తెలియజేస్తామని కమిషనర్ మౌర్య తెలిపారు.

# వెంకట్ రెడ్డి నగర్ లో క్యాండిల్ ర్యాలీ




**హబ్సిగూడ, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కలకత్తా నగరంలో డాక్టర్ మౌమిత అత్యాచారానికి నిరసనగా వెంకటరెడ్డి నగర్ లో హంగిర్గా సుధీర్ దుర్గసాయి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్యాండిల్ ర్యాలీలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ మౌమిత అత్యాచారం తీవ్రంగా ఖండిస్తున్నానని మహిళల పట్ల ఇలాంటి సంఘటన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ముక్తకంఠంతో అత్యాచారాన్ని ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సాయి సందీప్, నాగేష్, మేఘన, సంజితవైష్ణవి, స్థానికులు గడ్డం సాయికిరణ్, అరుణ్ కుమార్, చెల్లోజు ఎల్లాచారి, అశోక్, రంజిత్, ఉపేందర్ స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన అవసరం

### పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్



**పలమనేరు, అగస్ట్ 17 (నిఘా న్యూస్):** క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు సంబంధించిన పోస్టర్లను పోస్టర్లను స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధిని నివారించేందుకు పలు అవగాహన కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే నివారణ చర్యలు సాధ్యమన్నారు. అనంతరం స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. క్యాన్సర్ లో రకాలు తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై పత్తికొండ పి.హెచ్. సీ వైద్యులు మల్లికార్జున రెడ్డి వివరించారు. అదేవిధంగా ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు టీ.ప్రభాకర్ రావు క్యాన్సర్ కు చికిత్సలందించే ఆసుపత్రుల వివరాలను తెలియజేశారు. సెంట్రల్ యాక్షన్ కమిటీ చైర్మన్, సంఘ ప్రధాన కార్యదర్శి వి.బి.టి.రాజు క్యాన్సర్ లక్షణాలు, మొదట్లో వ్యాధిని ఎలా గుర్తించాలి, ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జనార్ధన్, పలమనేరు నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరులో ఆరోగ్య కేంద్రం వైద్యుల నిరసన




**అడ్డగూడూరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు. ఇటీవల కలకత్తా ఆర్ జి కే మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న సందర్భంగా హాస్పటల్ సిబ్బంది వీ వాంట్ జస్టిస్ మాకు న్యాయం కావాలి అంటూ నినాదాలతో హోరెత్తుతూ హాస్పిటల్ ఆవరణ లో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం కావాలంటూ ప్ల కార్డులు పట్టుకొని నిరసనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి ఫార్మసిస్ట్ పవన్, ఏఎన్ఎంలు సిహెచ్ జ్యోతి మేరీ జి.లలిత కుమారి ఏ రమ మరియరాణి వెంకటరమణ, విజయ గీత, ఎమ్ఎల్ హెచ్ పి మౌనిక సైదులు అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

## పశ్చిమ బెంగాల్ ఘటన పై రోడ్డెక్కిన వైద్య సిబ్బంది



**చంద్రగిరి, అగస్ట్ 17 (నిఘా న్యూస్):** దేశంలోని మహిళా వైద్యుల రక్షణ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని చంద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ అన్నారు. శనివారం పశ్చిమ బెంగాల్, కలకత్తాలోని ఆర్జీకర్ ప్రభుత్వ వైద్యశాలలో మహిళా వైద్యురాలపై జరిగిన అత్యాచార, దారుణ హత్య ఘటనకు నిరసనగా టవర్ క్లాక్ వద్ద ఏరియా ఆసుపత్రి,రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్, నారావారిపల్లి,కొట్టాల పి హెచ్ సి ల వైద్య సిబ్బంది రోడ్డెక్కి ఆందోళన చేశారు.మహిళా వైద్యరాలపై అత్యాచార హత్య చేయడం దారుణమని ఆమె పేర్కొన్నారు. మహిళ వైద్యులకు, ఆడపిల్లలకు, మహిళలకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యత మహిళ వైద్యురాలు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యశాలలో రాత్రి వేళలో విధులు నిర్వహించే మహిళా వైద్యులు నరకాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి వేళలో ఏ సమయానికి ఎలాంటి సమస్య ఎదుర్కోవాలో అర్థం కాని పరిస్థితిలో మహిళా వైద్య సిబ్బంది ఉందన్నారు. మహిళా వైద్యరాలు హత్య ఘటనలో బాధ్యులైన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చంద్రమోహన్, సత్య, శ్రీలక్ష్మి,, కవిత స్వర్ణలత, రవీంద్రనాథ్ ఠాగూర్, కీర్తి, పవన్, షేక్ జీనత్ పార్వానా, ప్రియాంక, కుసుమ హెడ్ నర్సులు, నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట బంద్ విజయవంతం





**సంగారెడ్డి, ఆగష్టు 17 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం నందు గత కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మరణ హోమాన్ని ఖండిస్తూ బంగ్లాదేశ్ మహిళలను కాపాడాలని భారీ హిందు సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున హిందూ నిరసన ర్యాలీ నిర్వహిస్తూ సదాశివపేట పట్టణాన్ని బంద్ నిర్వహించారు .నిరసన ర్యాలీలో అన్ని రాజకీయ పార్టీలకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల నాయకులు ఉన్నారు.వీరితో పాటు మైనార్టీ కౌన్సిలర్లు కూడా పాల్గొని బంగ్లాదేశ్ దాడులను ఖండించారు. భారత దేశం అన్ని వర్గాల ప్రజల సోదర భావంతో జీవిస్తారని హిందువులపై బంగ్లాదేశ్ అనైతిక దాడులను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మతపరమైన దాడులు ఆ దేశానికి మంచిది కాదన్నారు .ఇలాంటి దాడులు ఆపకపోతే కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్ పై ఐక్యరాజ్యసమితిలో మరియు ఇతర దేశాలతో ఆదేశం దూకుడికి అడ్డుకట్ట వేసి బంగ్లాదేశ్ హిందూ మహిళలను కాపాడేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు .ఇలాంటి ఏ రాజకీయ పార్టీని కూడా సమర్థించలేదు కాబట్టి భారతీయులందరం ఒక్కటే నానే సంకేతం. బంగ్లాదేశ్ లో హిందువులకు తోడుగా ఉండగా వుండమని చెప్పారు. ఈ కార్యక్రమం సదాశివపేట పట్టణంలోని పురవిధుల గుండ పట్టణంలో బసవేశ్వర మందిరం నుండి శ్రీ రామ కళామందిరం మీదుగా గాంధీ చౌక్ నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు. చివరగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి బంగ్లాదేశ్ దాడులను అరికట్టక పోతే తీవ్రమైన పరిణామాలు బంగ్లాదేశ్ ఎదుర్కొంటాయని తెలియజేసారు. పట్టణంలో ప్రతి వ్యాపార సంస్థల యజమానులు ఉదయం నుంచే షాప్స్ మూసీ వేశారు.

# కొలకత్తా ఆసుపత్రి ఘటన పై నిరసన ర్యాలీ




**పాలకుర్తి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఈ నెల 9న కోల్‌కతాలోని ఓ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో డ్యూటీలో ఉన్న మహిళ డాక్టర్ను అర్ధరాత్రి కొందరు దుండగులు ఆమెను రేప్ చేసి హత్య చేశారు. కోల్‌కత్త లో పీజీ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ శనివారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మండల ఆర్ఎంపి సంఘం, ప్రభుత్వ డాక్టర్స్,నర్సులు, బహుజన సంగం, సుధా హైస్కూల్, ప్రగతి విద్యాలయం, సిధార్థ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని నిందితులను కఠినంగా శిక్షించాలంటూ, ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని పాల్గొన్న వారందరు ఏక కంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, పూర్వ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ బజ్జూరీ వేణుగోపాల్ డాక్టర్ అపర్ణ, ఏ ఈ రణధీర్ రావు, క్లబ్ కార్యదర్శి డాక్టర్ చిదురాల మహేందర్ కోశాధికారి పబ్బ సంతోష్, సీనియర్ నాయకులు పన్నీరు సారంగపాణి, శీలా చంద్రశేఖర్, దేవసాని కృపాకర్, సుదర్శన్ బహుజన సంఘ నాయకుడు గుమ్మడిరాజుల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ల భారీ ర్యాలీ




**ఖమ్మం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కోల్‌కతాలో వైద్య విద్యార్థిని పై జరిగిన హత్యాచార ఘటను నిరసిస్తూ శనివారం ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండ్ మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబులెన్స్ సహా భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రైవేట్ ఆసుపత్రిలో ఓపీ సేవలు నిలిపివేసి నిరసన చేపట్టారు. ఆసుపత్రిలోనే మహిళలకు రక్షణ లేకపోతే ఇంకెక్కడ రక్షణ ఉంటుందని అన్నారు. వెంటనే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది, డయాగ్నస్టిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులపై దాడిచేసిన ఎస్సైని సస్పెండ్ చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి



**కడప, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు మాట్లాడుతూ పులివెందుల విద్యుత్ ఉద్యోగులపై దాడిచేసిన ఎస్సై అనిల్ కుమార్ ను సస్పెండ్ చేయాలి. యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా పులివెందుల ముని్సపాలిటీలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగి జేఎల్ఎం గురు, పోల్ టు పోల్ విధులు నిర్వహిస్తున్న షఫీ, వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో మరమ్మతులు చేస్తున్న విద్యుత్ ఉద్యోగులమని చెప్పినా వినకుండా రక్త గాయాలయ్యే విధంగా కొట్టిన ఎస్సైని తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకే దిక్కు లేకపోతే సామాన్య ప్రజలకు, ఏమి చెప్తారని వారు ప్రశ్నించారు. అర్ధరాత్రి విద్యుత్ ఉద్యోగులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన పులివెందుల ఎస్సై అనిల్ కుమార్ పై కేసు నమోదు చేసి విచారణ జరిపించి విద్యుత్ ఉద్యోగికి న్యాయం చేయవలసిందిగా కోరారు. లేకపోతే ఈ ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు.

# అత్యాచార ఘటనపై వైద్యుల నిరసన




**పలమనేరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కలకత్తాలో ప్రభుత్వాసుపత్రిలో జూనియర్ డ్యూటీ డాక్టర్ పై,అత్యంత పాశవికంగా అత్యాచారంచేసి, హత్య చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంపై దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య వర్గాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈరోజు, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ నిరసనలో భాగంగా పలమనేరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలోగవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ మమతా రాణి మాట్లాడుతూ కలకత్తా ఘటన అత్యంత హేయమైనదని, ప్రాణాలు పోసే దేవాలయం లాంటి ఆసుపత్రిలో ప్రాణాలు పోసే దేవత ప్రాణాలు తీయడం అత్యంతపాశవికమని, చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, భారతదేశంలో వైద్యరంగంలో నూటికి 70 మంది మహిళలే ఉన్నారని, అటువంటి మహిళలకు రక్షణ లేకపోతే, డ్యూటీలు చేసుకోవడం కష్టం అవుతుందని, అత్యాచార ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మమితా దేవ్నాథ్ కు కన్నీటి నివాళులర్పిస్తున్నామని మమతారాణి తెలియజేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పలమనేరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఐఎంఏ సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ ఆదేశాల మేరకు, ఈరోజు నుండి రేపు ఉదయం వరకు అత్యవసర సేవలు మినహా, ఔట్ పేషెంట్ విభాగాన్ని నిలిపివేయడం జరుగుతుందని, అత్యంత హేయమైనఘటనతో దేశంఒక్కసారిగా ఉలిక్కి పడిందని, ఇటువంటి రాక్షసులకు కఠినంగా శిక్షలు పడాల్సిన అవసరం ఉందని, ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ సిబ్బందితో కలిసి తన ఆవేదనను వెలిబుచ్చారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి హేయమైన పాశవికమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చట్టాలు రావాల్సిన అవసరం ఉందని, డాక్టర్లు డ్యూటీలో ఉన్నప్పుడు రోగుల బంధువులు డాక్టర్లపై దాడి చేస్తున్నారని, అటువంటివాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బలమైనచట్టాలు ఉన్నప్పుడే ఇటువంటివిజరగకుండా నిరోధించ గలరనిఈ ఈ సందర్భంగా డాక్టర్లు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్ల కార్డులతో తమనిరసననువ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్లు మమతారాణి, యుగంధర్, శారద. నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే



**లోకేశ్వరం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** మండలంలోని హద్గం గ్రామం మాజీ సర్పంచ్ ముత్తన్న గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ముధోల్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బోస్లే నారాయణరావు పటేల్ శనివారం వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటానన్నారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు హెూమ్ ప్రకాష్ లడ్డ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ధర్మోర వైస్ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి, లోకేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బిజెపి నేతలు



**లోకేశ్వరం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఎస్ఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన జి.అశోక్ ను శనివారం మండల బీజేపీ నాయకులు. మర్యాద పూర్వకంగా కాలిని శాలువతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల నాయకులు సహకరించాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, వినీత్, రాజు, రాకేష్, వినోద్ ముత్త గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డైరెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను స్టేట్ హెల్త్ డైరెక్టర్ ఆర్.వి.కర్ణన్ విజిట్ చేశారు.హాస్పిటల్ లోని టీ హబ్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్త నమూనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వర కేసుల సంఖ్యను ఆన్ లైన్‌లో పొందుపర్చకుండా, మ్యాన్ వల్ గా రికార్డ్ లో చూపించడంపై ఉద్యోగుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ సుంకర రాజేశ్వరావు, హాస్పిటల్ సూపరిండెంట్ ఎల్.కిరణ్ కుమార్ ఉన్నారు.

## హత్యాచార వ్యక్తులను శిక్షించాలి

### రాజురలో కొవ్వొత్తుల ర్యాలీ



**లోకేశ్వరం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** మండలంలోని రాజుర గ్రామంలో కోల్కతాలో డాక్టర్ మహిళ అత్యాచారం, సంఘటన కు నిరసన తెలుపుతూ రాజుర గ్రామంలో యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అత్యాచారానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని యువకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రమేష్, ఐటి సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, బీజేవైఎం నాయకులు వినీత్, రాజు, సంజయ్, గ్రామ బిజెపి కార్యకర్తలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే అవార్డుకు ఎంపికైన శివ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** భారతీయ దళిత్ సాహిత్య అకాడెమీ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతి రావు ఫుల్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ప్రగతి నగర్, జగద్గిరిగుట్టకు చందిన రామోజు శివ కుమార్ ఎంపికయ్యారు, శివ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి. సమాజానికి తన వంతు సేవలందించాలనే ఉదేశంతో 20 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అని వర్గాల పురోగతికి పాటుపడుతున్నారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభించి అనేక సమస్యలను ప్రశ్నిస్తూ, సామాజిక కార్యక్రమాలు చేస్తూ సహాయం చేస్తూ ముందుకు వెళ్తున్న యువనాయకుడు. ఈ మేరకు ఆయన సేవలను గుర్తించి, భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారు మహాత్మా జ్యోతి రావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేశారు. వచ్చే డిసెంబర్ నెల 8,9 తేదీలో ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సులో అవార్డును అందజేయనున్నారు. శివకుమార్ మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు సుమనక్షార్‌కి, సౌత్ ఇండియా ఆర్గనిసింగ్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మనుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# దివిస్ పరిశ్రమ కాలుష్యంతో.. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

**వలిగొండ, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా దివిస్ పరిశ్రమ నుండి వెలువడే రసాయనాల వల్ల భూగర్భ కాలుష్యం ఏర్పడి ఆరెగూడెం గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతా ఉన్నారని, వేసిన పంటలు తీవ్రంగా నష్టపోతున్నారని, బర్రెలు మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని సిపిఎం బృందం పరిశీలనలో తేలిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. దివిస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతాంగం సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ దివిస్ చుట్టుపక్కల గ్రామాలలో 200 నుండి 300 ఫీట్ల లోతుల్లో రసాయనలతో పూర్తిగ భూగర్భ జలాలు కాలుష్యంగా మారి బోరు నుంచి వచ్చే నీళ్లు వ్యవసాయానికి, గేదెలు త్రాగకుండా దుర్గంధమైన వాసనతో నిరుపయోగంగా మారాయని అన్నారు. వ్యవసాయం, గేదెలు పై ఆధారపడిన రైతాంగం తీవ్రంగా నష్టపోతా ఉన్నారని అన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు, గేదెలకు చర్మ వ్యాధులతో మృత్యువాత పడుతున్నాయి అన్నారు. పరిశ్రమల కాలుష్యం వల్ల భవిష్యత్తులో నో మ్యాన్ జోన్ గా ప్రకటించే అవకాశం ఉందని అన్నారు. కాలుష్యం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉంటే పిసిబి అధికారులు కంపెనీ యాజమాన్యం ముడుపులో మత్తులో ఉన్నారని అన్నారు. ప్రజల మద్దతు ఎన్నికైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంపెనీల కాలుష్యం పట్ల స్పందించక పోవడానికి కారణం ఏంటని అన్నారు. కంపెనీల కాలుష్యం పట్ల ప్రభుత్వ యంత్రాంగం స్పందించక పోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని అన్నారు. దివిస్ పరిశ్రమ కాలుష్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 21వ తేదీన నష్టపోయిన రైతులతో కలెక్టర్ ని కలుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు బోయ యాదయ్య రైతులు అనంతుల రాములు, గుండెబోయిన బాలకృష్ణ, సబిత, శ్రీరాముల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి




### సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**ఖమ్మం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కోల్కతా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యురాలిని సభ్య సమాజం తలదించుకునే రీతిలో అత్యంత క్రూరంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.జూనియర్ వైద్యురాలి హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం మయూరి సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా జితేందర్రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో వైద్యుల పై ముఖ్యంగా మహిళా వైద్యులపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని తక్షణం చర్యలు తీసుకోవడంలో పాలక వర్గాలు విఫలం అవుతున్నాయన్నారు. వరుస దాడులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతను అన్ని ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కోల్కత్తా వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భవిష్యత్తులో మహిళలపై అత్యాచారానికి పాల్పడేందుకు జంకే రీతిలో శిక్షలు అమలు చేయాలన్నారు. ఫాస్ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ,తోట రామాంజనేయులు,మేకల శ్రీనివాసరావు,జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ,ఏనుగు గాంధీ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివారెడ్డి, బోడా వీరన్న, తాటి నిర్మల, నూనెశశిధర్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు బైపాస్ నుంచి పెబ్బేరు పట్టణంలోకి వచ్చే దారిలో మున్సిపాలిటీ వారు సగం వరకు సెంట్రింగ్ లైట్లు ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ప్రమాద సూచికలు గాని ఏ ఇతర లైటింగ్ లు ఉంచకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు.శనివారం రాత్రి పట్టణంలోకి వస్తున్న బ్రీజా కారు పిజెపీ క్యాంప్ వద్ద ఉన్న డివైడర్ ను గమనించకుండా ఢీ కొట్టడంతో అందులో ఉన్న అయిదు మంది మహిళలు గాయపడ్డారు.

*-పెబ్బేరు, ఆగస్టు 17 (నిఘా న్యూస్):*

## మంద కష్ణకు డా.ఆలేటి అభినందనలు



**ఎల్బీనగర్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం కృషి చేసి అద్భుతమైన విజయం సాధించిన మంద కష్ణ మాదిగ ని పవన్ సాయి హాస్పిటల్ అధినేత డా. ఆలేటి శ్రీనివాస్ గౌడ్ వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మంద కష్ణమాదిగ చేసిన కృషి ఎంతో సంతృప్తికర మైనదనీ ఎస్సీ వర్గానికి సాధికారికమైన ప్రగతిని అందించినది. డా.ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మంద కష్ణమాదిగ తమ కృషి, అంకితభావంతో ఎస్సీ వర్గీకరణ సాధించిన వారని సామాజిక న్యాయం సాధించడంలో ఒక గొప్ప మెట్టుకు చేర్చిందని, వారి విజయం అనేక మందికి ప్రేరణ నిస్తుందనీ తెలియజేస్తూ మంద కష్ణమాదిగ విజయానికి అన్ని సహాయాలను అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కార్యక్రమాలను కొనసాగించి మరిన్ని విజయాలను సాధించేందుకు సంకల్పం తీసుకోవాలని కోరారు.

# రేపటి నుండి.. బనగానపల్లి టు తాడిపత్రికి బస్సు సర్వీస్



**కొలిమిగుండ్ల, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని నాయన పల్లి, పెట్నికోట, గోరుమానపల్లె, తుమ్మలపెంట గ్రామాల ప్రజలు బస్సు ఏర్పాటు చేయాలని కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డిని ప్రజలు కోరగా ఆయన ఈ విషయాన్ని రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి బనగానపల్లె నుండి తాడిపత్రికి కొత్తగా బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపినట్లు మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 19 నుండి బనగానపల్లె నుండి తాడిపత్రి కి ఉదయం 7 గంటలకు బయలుదేరి 9 గంటల 45 నిమిషాలకు తాడిపత్రికి నూతనంగా బస్సు చేరుకుంటుందని, ఈ అవకాశాన్ని కొలిమిగుండ్ల మండలంలోని నాయన పల్లి, పెట్నికోట, గోరుమానుపల్లె, తుమ్మలపెంట గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు, మూలే రామేశ్వర్ రెడ్డి తెలిపారు. అనంతరం అడిగిన వెంటనే నూతనంగా బస్సు ఏర్పాటు చేయించినందుకు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి నాలుగు గ్రామాల ప్రజల తరపున అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## రంగసాయిపేటలో రక్షాబంధన్



**వరంగల్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలో శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శేర్ల.అనిల్ కుమార్ మాట్లాడుతూ మనదేశంలో అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఏదైనా ఒక పని చెప్పినప్పుడు శుభం పెరగడానికి కూడా రాఖీ కట్టుకోవడం జరుగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం బ్రాహ్మణోత్తములు, కుటుంబ సభ్యులకు కంకణాలను కట్టడం జరుగుతుంది. దీని అర్థం ఏమిటంటే చేపట్టిన ఒక కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఆ కంకణాన్ని ధరించాలని అర్థం. అయితే ఈ కంకణాల నుండే రాఖీ పండుగ ఏర్పడిందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల. రజని,ఉపాధ్యాయులు సాలెహా, పూర్ణిమ,మానస, కృష్ణవేణి, సాయి కృష్ణ, తస్లీమా, ఫర్హత్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కు అవార్డులు ఇవ్వాలి

### స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు




**శ్రీకాకుళం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్స్,లెక్చరర్స్ కు కూడా టీచర్స్ డే సందర్భంగా బెస్ట్ టీచర్స్ అవార్డులు ఇవ్వాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో అక్షరాస్యతలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రైవేట్ టీచర్స్,లెక్చరర్స్ పాత్ర కీలకమన్నారు. గవర్నమెంట్ స్టూడెంట్స్ కన్నా గవర్నమెంట్ టీచర్స్,లెక్చరర్స్ కన్నా ప్రైవేట్ స్టూడెంట్స్ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అధికమన్నారు. కావున తమకు బెస్ట్ టీచర్స్ అవార్డులు ఇవ్వాలన్నారు. గవర్నమెంట్ టీచర్స్, లెక్చరర్స్ తో పాటు ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ సమిష్టి కృషి ఉండటంతోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, విద్యా శాఖ కమీషనర్, అన్నీ స్థాయిల విద్యా శాఖ అధికారులు జోక్యం చేసుకుని ప్రైవేట్ టీచర్స్,లెక్చరర్స్ కృషిని గుర్తించి టీచర్స్ డే సందర్భంగా బెస్ట్ టీచర్స్ అవార్డులు ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు నాగశివ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కూడా ఆ ప్రకటనలో కోరారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి



**వరంగల్, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 40 వ డివిజన్లోని ఎల్లమ్మ గుడి తాళ్ళమండవ వద్ద కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి యజమానులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు తాను వరంగల్ మహా నగరపాలక సంస్థ మేయర్ కమిషనర్ దృష్టికి తీసుకు వస్తానని కాలనీ ప్రజలకు 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపినారు ఎల్లమ్మ గుడి తాళ్లమండవ వద్ద నివసిస్తున్న ప్రజలకు మంచినీరు విద్యుత్ స్తంభంలు డ్రైనేజీలు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని రాత్రి వేళలో చీకటిగా ఉండటం వలన బయటకి రాలేక పోతున్నామని డ్రైనేజీ నీరు అంతయు ఇండ్లలోకి వస్తుందని కనీసం నడవడానికి వీలు లేకుండా ఉందని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని ఎల్లమ్మ గుడి తాళ్ల మండువ ప్రజలు కార్పొరేటర్ మరుపల్ల రవికి వినతి పత్రం ఇవ్వగా నూతనంగా వెలుస్తున్న కాలనీలు అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని ఆయన అన్నారు. డివిజన్ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని కార్పొరేటర్ మరుపల్ల రవి ఆ కాలనీ వాసులను కోరినారు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆవుల శ్రీకాంత్ బసవరాజ్ శివ వనమాల రాధాకృష్ణ కుంట హరీష్ అడుప నాగరాజు మెంతుల శంకర్ ఆకుతోట శ్రీకాంత్ తౌటు కిషన్ రవి ఆవుల శ్రవణ్ లు ఉన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**వలిగొండ, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో వలిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సందర్శించి ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యపనులు పక్కగా నిర్వహించాలని, దోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ స్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ స్థలం కబ్జాదారులపై
# ఎమ్మార్వో కు ఫిర్యాదు

**గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు**



**అనంతగిరి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్ని స్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు శనివారం ఎమ్మార్వో హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖానాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 778లో సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం మెగా ప్రకృతితో వనంకు కేటాయించిందన్నారు.ఈ ప్రకృతి వనంలో సుమారు రెండు వేల మొక్కలు నాటారని వారు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు కన్నేసి కబ్జా చేసి పొలం దున్ని నాటు వేసారని,వినతి పత్రంలో పేర్కొన్నట్లుగా తెలిపారు.తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.స్పందించిన ఎమ్మార్వో హిమబిందు సర్వేనెంబర్ 778 వద్దకు సంబంధిత అధికారులతో కలిసి విచారణకు వెళ్లి పరిశీలించారు.తక్షణమే ఆరు ఎకరాలకు ఫెన్సింగ్ వేయాలని ఆదేశాలు జారీ చేశారు.కొంతమేర నాటు వేసిన పొలాన్ని పరిశీలించి,ఈ భూమి ప్రభుత్వ పరిధిలో ఉందని తక్షణమే వేసిన నారును తీసివేయాలని సంబంధిత రైతులకు సూచించారు. ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పక్క రైతులకు నష్టం కలగకుండా చూస్తాం : మాజీ సర్పంచ్**

ఈ క్రీడా ప్రాంగణం మెగా ప్రకృతి వనం వల్ల పక్కన ఉన్న పట్టా భూముల ఉన్నవారు కొంతమంది భూమిని కోల్పోతున్నామని గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని, ఆ సమయంలో ఆ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే చేయించి పట్టాదారుల భూమి ఏమీ పోవడం లేదని తేల్చి చెప్పిందన్నారు. అయినప్పటికీ అప్పటి గ్రామానికి చెందిన పెద్దలు తప్పనిసరిగా కొంత భూమిని వేరేచోట ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఆ హామీ ప్రకారం, ప్రస్తుత ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.



## విమానాశ్రయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సమీక్ష

**హాజరైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**

**శ్రీకాకుళం, ఆగస్టు 17(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఢిల్లీలోని కేంద్ర విమానాయన శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు కలవడం చాలా ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు. శనివారం ఆంధ్రప్రదేశ్ లోని విమానాశ్రయాలు అభివృద్ధిపై అధికారులు,సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.కొత్త విమానాశ్రయాల అభివృద్ధి ప్రస్తుతం వాడకంలో ఉన్న విమానాశ్రయాల టెర్మినల్ సామర్థ్యం పెంపు, ప్రధాన నగరాలకు ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధి చేయడం వంటి అంశాలపైన క్షుణ్ణంగా చర్చించామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో హెలికాప్టర్, సి ప్లన్స్ సేవలు అభివృద్ధిపై వ్యవసాయం,వాణిజ్య రంగాలలో డ్రోన్ వినియోగం తదితర అంశాలపై చర్చినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విమానయాన శాఖ ముఖ్య భూమిక పోషిస్తుందని,అందుకు కావలసిన పూర్తి సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగిందని అన్నారు. దేశ అభివృద్ధికి పౌర విమానయన రంగం ఎలా ఉపయోగపడుతుంది, ప్రపంచంలో విమానయన శాఖకు ఉన్న అవకాశాల్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అన్న అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సలహాలు మాకు మా అధికారులకు, సహచర సభ్యులకు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయ పడ్డారు. ప్రత్యేకంగా మా వద్దకు విచ్చేసి వారి పరిపాలన అనుభవాలను పంచుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఊర చెరువులో విల్లాల నిర్మాణం

**కబ్జాకు గురవుతున్న చెరువులను కాపాడండి**

**తహసిల్దార్ కు సిపిఎం నాయకుల ఫిర్యాదు**



**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం గ్రామంలో కబ్జాలకు గురవుతున్న చెరువులను రక్షించాలని శనివారం సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ రవీందర్ దత్తుకు మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ గ్రామంలో చెరువులు , కుంటలు కబ్జాలవుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. తట్టికాన చెరువు సర్వే నెం. 1లో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువులు గత ఆరు నెలలుగా కొద్దికొద్దిగా పూడ్చి వేస్తున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన వినిపించుకో కుండా వ్యాపారస్తులతో చేతులు కలిపి డబ్బులకు ఆశపడి కబ్జాదారుల జోలికి పోకుండా ఊరుకుంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి, తట్టికాన చెరువులో రక్షించాలని కోరారు. అదేవిధంగా ఇదే గ్రామంలో ఊర చెరువును పైనుండి పూడ్చివేస్తూ వర్షం పడితే వర్షం నీళ్ల నిలవకుండా తూము గుండా, అలుగు భాగాన్ని తొలగించి కిందికి నీళ్లను వదులుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. గాలకుంట ఏసి కన్స్ట్రక్షన్ వాళ్ళ కుంటలు మొత్తం పూడ్చివేసి విల్లాస్ నిర్మిస్తున్నారు. మండలంలో అనేక చెరువులు, కుంటలు వాగులను పెద్దపెద్ద బడా బాబులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అధికారులతో కుమ్మకై కబ్జాలు చేస్తున్న ఈ మండలంలో పట్టించుకునే నాధులే కరువయ్యారు. కావున వెంటనే ఈ చెరువులు కుంటలని రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వర్గాల ముత్యాలు గుండె శివకుమార్ మేడిపల్లి శ్రీశైలం ఉన్నారు.

## తిరుమలలో భక్తులకు రక్షణ కల్పించాలి

**తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్**

**తిరుపతి, అగస్ట్ 17(నిఘా న్యూస్):** తిరుమలలో భక్తులకు రక్షణ కల్పించాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. తిరుమలలో వేలాది మంది భక్తులు చూస్తుండగానే హ్యాకర్లు నడిరోడ్డుపై రక్త గాయా లయ్యాలా కొట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొండపైన దుకాణం నిర్వహించే ఓ దుకాణదారుడు భక్తుడిని గాయపరచిన సంఘటన మరువక ముందే ఇలాంటి మరో సంఘటన పునరావృతం కావడం ఖచ్చితంగా నిఘా అధికారుల వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రపంచంలోని నలుమూలల నుంచి నిత్యం భక్తులు వస్తుంటారని ఆయన గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో నిఘా కొరవడిందని, తిరుమల కొండపై అనధికార హ్యాకర్లు ఎక్కువయ్యారని తిరుమలలో ప్రక్షాళన చేపడుతామన్న కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితమైనదని ఏద్దేవా చేశారు. అందరూ చూస్తుండగానే హ్యాకర్లు కొట్టుకోవడం లాంటి పరిణామాలు భక్తుల్ని భయపెడుతున్నాయని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా టీటీడీ ఉన్నతాధికారులు తిరుమలలో భక్తులకు రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఫెనామ్ ఆధ్వర్యంలో... బక్షికుంట సరస్సు పునరుద్ధరణ

**పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి**




**అమీన్పూర్, ఆగస్ట్ 17 (నిఘా న్యూస్):** బీహెచ్ఈఎల్ ప్రాంతంలోని అమీన్‌పూర్ బక్షికుంట సరస్సును విజయవంతంగా పునరుద్ధరించినట్లు ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్‌లో అంతర్జాతీయ అగ్రగామి అయిన ఫెనామ్ శనివారం ప్రకటించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సరస్సు పునరుజ్జీవన చొరవను చేపట్టిన మొదటి కంపెనీ అయిన నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ ఫెనామ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలకు మూల స్తంభంగా నిలిచింది. పర్యావరణ సుస్థిరత్వంలో ఫెనామ్ కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని వ్యవహరించే ఆనంద్ మల్లిగవాడ్‌తో భాగస్వామ్యంతో, బక్షి కుంట సరస్సును అభివృద్ధి చెందుతున్న, పర్యావరణ సమతుల్య నీటి వనరుగా మార్చడానికి ఫెనామ్ నాయకత్వం వహించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో పాటు లేక్స్ కమిషనర్, శివ కుమార్ నాయుడు కిల్లు, ఫెనామ్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మహే బైరెడ్డి, ఫెనోమ్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ, హరి బైరెడ్డి, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి వంటి ఇతర విశిష్ట అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ బిక్షికుంట సరస్సు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు.

## బునాదిగాని కాల్వ కోసం ప్రజా ఉద్యమం

- ఏమ్మెల్యేలు ఎందరు మారిన కాల్వ పనుల్లో పురోగతి లేదు
- బునాదిగాని కాల పనుల పూర్తికి రెండు దశాబ్దలా
- బునాదిగాని కాల్వలో గోదావరి జలాలకు డిపిఆర్ ప్రకటించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్




**మోత్కూరు, ఆగస్టు 17(నిఘా న్యూస్):** బునాదిగాని కాల్వ (ధర్మారం కాల్వ) పూర్తి కోసం ప్రజా ఉద్యమం చేపడుతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం మోత్కూర్, గుండాల మండలాల విస్తృత స్థాయి సమావేశం మోత్కూర్‌లోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలప్పుడు వాగ్దానాలే తప్ప ఎమ్మెల్యే లు ఎందరు మారిన కాల్వ పనుల్లో పురోగతి లేదని, రెండు దశాబ్దలు గడుస్తున్నా బునాదిగాని కాల్వ పూర్తి చేయడంలో పాలకులు విఫలమైనారని విమర్శించ్చారు. గోదావరి జలాలను బునాదిగాని కాల్వ ద్వారా ఇచ్చేందుకు డిపిఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పంధించి బునాదిగాని కాల్వ పూర్తి చేసి గోదావరి జలాలు అందించే వరకు ప్రజా ఉద్యమాన్ని చెప్పడతామని హెచ్చరించ్చారు. సెప్టెంబర్‌లో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు. రైతులు, కార్మికులు, వృత్తిదారులు అన్నివర్గాల ప్రజలు సాగునీటి సాధానకై జరుగుతున్న ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, పైళ్ల రామ్ రెడ్డి, కందుకూరి నర్సింహా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో విదేశీ మద్యం స్వాధీనం

**కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు**



**మల్కాజిగిరి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పెద్ద మొత్తంలో విదేశీ మద్యం పట్టుకున్నట్టు ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం సఫిల్ గూడా రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వ్యక్తి అక్రమంగా మద్యం సీసాలను కలిగి ఉన్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు నవీన్ కుమార్, డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, ముకుంద రెడ్డి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ స్టేషన్ మల్కాజిగిరి, టాస్క్ ఫోర్సు బృందాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా సడిమెల హరికృష్ణ (46) అనే వ్యక్తి నుండి కర్ణాటక చెందిన 10మద్యం బాటిల్స్ గుర్తించి పట్టుకున్నట్టు తెలిపారు.

అతనిని విచారించగా ఇట్టి మద్యం సీసాలను సాకేత్ కు చెందిన కందాడి రఘునాధ రెడ్డి వయస్సు(50) ప్రభుత్వ ఉద్యోగి నుండి తీసుకుంటున్నానని తెలుపగా అధికారుల బృందాలతో కలిసి కందాడి రఘునాధ రెడ్డి ఇంట్లో సోదాల నిర్వహించారు. అతని ఇంట్లో 90 మద్యం సీసాలు వివిధ పరిమాణాలు కలిగినవి, గోవా ఢిల్లీ రాష్ట్రాలవే కాకండా విదేశీ మద్యం లభించాయి. పట్టుబడిన మద్యం పై కందాడి రఘునాథరెడ్డి విచారణ చేయగా తాను తరచుగా గోవా ఢిల్లీకి టూర్ చేస్తుంటానని ఆ సమయంలో అక్కడ నుండి మద్యం సీసాలను కొని తెస్తాను అన్నారు. హైదరాబాదులో అవసరం ఉన్న వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముకుంటానని చెప్పారు. ఇదే క్రమంలో సడిమెల హరికృష్ణకు 10 మద్యం సీసాలను అమ్మినట్టు చెప్పాడని ఎక్సైజ్ పోలీసులు పేర్కొన్నారు. మొత్తం 100 వివిధ రాష్ట్రాలకు, విదేశీ మద్యం టాక్స్ చెల్లించని మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ముద్దాయిలు కందాడి రఘునాథరెడ్డిని ఏ1 గా, సడిమెల హరికృష్ణను ఏ2 గా నిర్ధారించి, అదుపులోకి తీసుకొని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మల్కాజిగిరికి తీసుకెళ్లి కేసు నమోదు చేశామని ప్రకటనలో పేర్కొన్నారు. తనిఖీలలో టాస్క్ ఫోర్స్ సీఐ భరత్ భూషణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ జి చంద్రశేఖర్, ఎస్ఐ లు కుమారస్వామి, సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతికి రేణిగుంటలో ఘన స్వాగతం

**తిరుపతి, ఆగస్టు 17(నిఘా న్యూస్):** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ దంపతులకు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ వ్యవస్థాపకులు పీసీ రాయులు ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.సి.రాయులు ఉపరాష్ట్రపతికి తిరుపతి జిల్లా రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో జరిగినే అక్షర విద్యాలయ క్యాంపస్,స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం,స్వర్ణ భారత ట్రస్ట్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఉప రాష్ట్రపతి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కస్తూరిబా గాంధీ ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో మొదటి స్మార్ట్ మీటర్ ఏర్పాటు



**విశాఖపట్నం, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్లు శనివారం ఏర్పాటు చేసింది. విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో దీనిని ఏర్పాటు చేసింది.ఈ స్మార్ట్ మీటర్లను తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ఆ తర్వాత గృహ వినియోగదారులకు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

## ఈనెల 24న పాలకుర్తిలో గద్దరన్న యాది సభ

**పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ యాకంత రావు**

**పాలకుర్తి, ఆగస్టు 17 (నిఘా న్యూస్):** ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రజా జర్నలిస్టు జహీర్ అలీఖాన్‌ల ప్రథమ వర్ధంతి సభ పాలకుర్తిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ యకంతరావు అన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఈనెల 24 తేదీన పాలకుర్తిలో నిర్వహించ తలపెట్టిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రజా జర్నలిస్టు జహీర్ అలీఖాన్ ల మొదటి వర్ధంతి సభను బహుజన కులాల ఐక్యవేదిక, పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరపత్రాలను శనివారం మండల కేంద్రంలోని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దేశవ్యాప్తంగా ప్రజలను కదిలించి కల్లోల కాలం నుంచి స్వరాష్ట్ర తెలంగాణ సాధన వరకు తన గళం ద్వారా ఎన్నో ప్రజా పోరాటాలను నిర్వహించిన అరుదైన వ్యక్తి గద్దరని ఆయన కొనియాడారు. ప్రజా జర్నలిస్టు జహీర్ అలీ ఖాన్ హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన గొప్ప ప్రజాస్వామిక వాది అని అన్నారు. ఈ సభలను పాలకుర్తిలో నిర్వహించడం గర్వంగా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుపల్లి అశోక్ ప్రముఖులు పాల్గొన్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com